RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

వరంగల్ | ఆదివారం | పేజీలు : 6
సంపుటి : 4, సంచిక : 13 | డిసెంబర్ 14, 2025 | వెల : రూ.3-00

దినపత్రిక



4లో..

ఈటల రాక..
కనగర్తిలో
కదనోత్సాహం

# 'తూర్పు'కు ఏలినాటి శని..!?

- ☐ రాజకీయాల మధ్య నలుగుతున్న జనం
- ☐ అభివృద్ధిపై లీడర్లకు పట్టింపు లేదని ఆవేదన
- ☐ తూర్పులోనే మంత్రి, ఎమ్మెల్సీ, డీసీసీ ప్రెసిడెంట్‌ల రెసిడెన్స్
- ☐ అయినా డెవలప్‌మెంట్ మాత్రం శూన్యం అంటూ పెదవివిరుపు
- ☐ నిత్యం సోషల్ మీడియాలో ఒకరిపై మరొకరి అభ్యంతరకర సందేశాలు!

**వేద న్యూస్, ఫోకస్ టీమ్:**

అదేంటో మరీ.. 'తూర్పు' వారికి అన్నీ ఉన్నా తిప్పలు తప్పడం లేదు..! తమ ప్రాంత నేతలు మంత్రులుగా, ఎమ్మెల్సీగా, పార్టీ జిల్లా అధ్యక్షులుగా ఉండటమే కాదు.. స్వయంగా ఒక్కొక్కరి పరపతి ముఖ్యమంత్రి, పార్టీ రాష్ట్ర అగ్రనాయకత్వమే కాదు జాతీయ నాయకత్వాలు, హై కమాండ్ వద్ద ఘనమైన పలుకుబడి ఉన్నా.. అదేదీ పని చేయడం లేదు..! వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి ప్రస్తావన అనేది లేక తాము రాజకీయాల మధ్య నలిగిపోతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ తూర్పు నియోజకవర్గానికి ఏలినాటి శని.. పట్టిందా ఏంటి..!? అని జనం కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు..! అది త్వరగా పోవాలని భగవంతుడిని వేడుకుంటున్నారు.

**– విమర్శలకే పరిమితమా?**

వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిధిలో ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి కేంద్రీకరించాల్సిన నేతలు పరస్పరం ఆరోపణలు, విమర్శలతో రోజువారీ రాజకీయాలకు మాత్రమే పరిమితమైపోయారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నియోజకవర్గానికే మంత్రి, ఎమ్మెల్సీ, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఉన్నా అభివృద్ధి పట్ల స్పష్టమైన దిశా నిర్దేశం లేకపోవడం స్థానిక ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారి తీస్తోంది. రోడ్లు, డ్రెయినేజీ, తాగునీరు, కాలువల సమస్యలు నెలల తరబడి కొనసాగుతూనే ఉన్నాయని వారు చెబుతున్నారు. "నేతల మధ్య మాటల యుద్ధం తప్ప, అభివృద్ధి పేరిట ఒక్క పని కూడా కనిపించడం లేదు. రాజకీయాలు చాలినాయి. ఇప్పుడు తమ సమస్యలు చూసే వారు, పరిష్కరించే నాయకులు కావాలి" అని తూర్పు ప్రజలు ఆవేదనతో ధర్మాగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమ సమస్యలపై, వరంగల్ తూర్పు నియోజకవర్గ పరిస్థితులపై ముఖ్యమంత్రి నేరుగా దృష్టి సారించాలని కోరుతున్నారు. అభివృద్ధి, పనులకు ప్రాధాన్యత ఇవ్వకపోతే పరిస్థితి మరింత దయనీయంగా మారుతుందని స్థానికులు హెచ్చరిస్తున్నారు. ఒక వైపు వరదలో ఆగమైన ప్రజలు ఆర్థిక సాయం కోసం ఎదురు చూస్తున్నారు. మరోవైపు వర్షాకాలం వచ్చిందంటే చాలు.. మునిగి పోవాల్సింది నగరం అంతా అనేలా పరిస్థితులు నెలకొంటున్నాయి. ముందస్తు ప్రణాళికలు అనేవి కాగితంపైనే కనిపిస్తున్నాయని, వరద వచ్చిన ప్రతిసారీ రెండు రోజులు 'అయ్యో...' అనడం ఆ తర్వాత షరామామూలే అయిపోయిందని తూర్పు ప్రజలు పేర్కొంటున్నారు. స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి వరంగల్ తూర్పు అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి బాధ్యత తీసుకోవాలని జనం విజ్ఞప్తి చేస్తున్నారు.





## రాహుల్ గాంధీకి ఘన స్వాగతం పలికిన సీఎం రేవంత్



- మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, కాంగ్రెస్ నేతల హాజరు
- రాష్ట్ర రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకున్న పర్యటన

**వేద న్యూస్, హైదరాబాద్ ప్రతినిధి :**


లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ శనివారం హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆయనకు స్వాగతం పలికారు. రాహుల్ గాంధీ రాష్ట్ర పర్యటనకు రావడంతో రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. విమానాశ్రయంలో జరిగిన స్వాగత కార్యక్రమంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డితో పాటు పలువురు రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ సలహా దారులు పాల్గొన్నారు. అలాగే తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ సహా పలువురు ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో హాజరయ్యారు. రాష్ట్రంలో కొనసాగుతున్న రాజకీయ, సామాజిక పరిణామాల నేపథ్యంలో రాహుల్ గాంధీ పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది. ఈ పర్యటనలో భాగంగా ఆయన పార్టీ నేతలతో సమావేశాలు నిర్వహించే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాలు వెల్లడిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ పరంగా కీలకంగా మారిన ఈ పర్యటన రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చలకు దారి తీసే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు..!

– మాజీ మంత్రి హరీష్ రావు విమర్శ

**వేద న్యూస్, హైదరాబాద్ :**

బాగ్‌లింగంపల్లి మైనార్టీ గురుకుల పాఠశాలలో కలుషిత ఆహారం తీసుకుని అస్వస్థతకు గురైన విద్యార్థులను కింగ్ కోఠి ప్రభుత్వ ఆసుపత్రిలో మాజీ మంత్రి హరీష్ రావు పరామర్శించారు. ఈ ఘటనలో అస్వస్థతకు గురైన పలువురు విద్యార్థులు ప్రస్తుతం చికిత్స పొందుతుండగా, వారి ఆరోగ్య పరిస్థితి గురించి ఆసుపత్రి వైద్యులను హరీష్ రావు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలేరు వెంకటేష్, ముఠ గోపాల్ కూడా ఉన్నారు.విద్యార్థుల పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించిన అనంతరం హరీష్ రావు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో ప్రతిరోజూ ఏదో ఒక గురుకుల పాఠశాలలో లేదా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు కలుషిత ఆహారం తిని ఆసుపత్రి పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. షామీర్‌పేటలోని బీసీ గురుకుల పాఠశాలలో అన్నంలో పురుగులు వస్తున్నాయని విద్యార్థులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేసిన ఘటనను గుర్తు చేస్తూ, అది రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు.ఇటీవల మాదాపూర్ చందు నాయక్ తండాలో



మధ్యాహ్న భోజనం వికటించి 43 మంది పిల్లలు ఆసుపత్రిలో చేరారని, ఇప్పుడు ముషీరాబాద్ నియోజకవర్గంలోని బాగ్‌లింగంపల్లి మైనార్టీ గురుకులంలో 90 మంది విద్యార్థులు కలుషిత ఆహారం తిని అస్వస్థతకు గురయ్యారని హరీష్ రావు తెలిపారు. ఇలాంటి ఘటనలు వరుసగా జరుగుతున్నా ప్రభుత్వానికి

మిగతా 3వ పేజీలో..

## ఓటమి తట్టుకోలేక డబ్బుల వసూలు..!

– దేవుడి ఫొటోతో ఊరంతా తిరుగు  నల్గొండ జిల్లాలో విచిత్ర ఘటన

**వేద న్యూస్, నల్గొండ ప్రతినిధి :**



తెలంగాణలో పంచాయతీ ఎన్నికల వేడి ఇంకా చల్లారకముందే నల్గొం డ జిల్లాలో ఒక విచిత్ర ఘటన చోటుచేసుకుంది. సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన ఓ అభ్యర్థి, ఎన్నికల ముందు గ్రామస్థులకు ఇచ్చిన డబ్బులను తిరిగి వసూలు చేయడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. నార్కట్‌పల్లి మండలం ఔరవాని గ్రామంలో ఈ ఘటన జరిగింది. ఔరవాని గ్రామానికి చెందిన కల్లూరి బాలరాజు బీఆర్ఎస్ మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచాడు. కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేసిన జక్కల పరమేశ్‌తో ప్రధాన పోటీ నెలకొంది. రెండు రోజుల క్రితం జరిగిన తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో పరమేశ్, బాలరాజుపై సుమారు 450 ఓట్ల ఆధిక్యంతో ఘన విజయం సాధించాడు. ఈ ఎన్నికల్లో బాలరాజు దాదాపు రూ.10 లక్షల వరకు ఖర్చు చేసినట్లు గ్రామస్థులు చెబుతున్నారు.ఓటమి తేడా ఎక్కువగా ఉండటంతో తీవ్ర నిరాశకు గురైన బాలరాజు, తాను ఎన్నికల సమయంలో ఇచ్చిన డబ్బులు తిరిగి తీసుకోవాలని నిర్ణయించుకున్నట్లు అతని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. తక్కువ ఓట్ల తేడాతో ఓడిపోయి ఉంటే వదిలేసేవాళ్లమని, కానీ భారీ ఆధిక్యంతో ఓటమి రావడంతో ఇలా చేయాల్సి వచ్చిందని వారు వ్యాఖ్యానించారు. బాలరాజు ఒక చేతిలో దేవుడి ఫొటో పట్టుకుని గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ, తనకు ఓటు వేసినవారు దేవుడిపై ప్రమాణం చేసి చెప్పాలని, లేదంటే ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని కోరినట్లు సమాచారం. ఈ విధంగా పలువురు గ్రామస్థుల నుంచి డబ్బులు వసూలు చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఎన్నికల అనంతరం చోటుచేసుకున్న ఈ సంఘటన గ్రామ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారి తీసింది.

## ఇండిగో కార్యకలాపాలు మళ్లీ పుంజుకున్నాయి

- ☐ వరుసగా రెండో రోజు 2000కి పైగా సర్వీసులు
- ☐ ఇటీవలి అంతరాయాల తర్వాత సాధారణ స్థితికి చేరిన సేవలు
- ☐ సమస్యల విశ్లేషణకు స్వతంత్ర కన్సల్టెన్సీ నియామకం

3లో..

# అర్హులందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

**- ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్**

**వేద న్యూస్,ఇల్లంతకుంట:**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పరిశీలనగ్రామ పంచాయతీ ఎన్నికల్లో అర్హులందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. బోయినపల్లి, ఇల్లంతకుంట, తంగళ్ళపల్లి మండలాల్లో రెండో ఫేజ్ ఎన్నికలు నిర్వహించనున్న సందర్భంగా ఇల్లంతకుంట జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని శనివారం ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు రవి కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడారు. బోయినపల్లి, ఇల్లంతకుంట, తంగళ్ళపల్లి మండలాల్లో ఈ నెల 14 వ తేదీన ఆదివారం 77 గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ స్థానాలకు, 530 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించ నున్నారని వివరించారు. మూడు మండలాల్లో కలిపి మొత్తం ప్రిసైడింగ్ అధికారులు 910, ఓపీఓలు 1093 మంది విధులు నిర్వర్తించనున్నారని తెలిపారు. ఎస్ ఈ సీ నిబంధనల ప్రకారం విధులు నిర్వర్తించాలని సూచించారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఇంక ఇతర సామగ్రి సరిచూసుకోవాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్




కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన వాహనాల్లోనే ఎన్నికల సామగ్రి తరలించాలని స్పష్టం చేశారు. ఓట్ల లెక్కింపు, పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పోలింగ్ కేంద్రాలకు తరలివెళుతున్న అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. ఓటర్లు అందరూ తమ ఓటు హక్కు వినియోగించు కునేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా, స్వేచ్ఛగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. మూడో ఫేజ్ ఎన్నికలు ముగిసే వరకూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉంటుందని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ తెలిపారు.పరిశీలనలో ఏఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జడ్పీ డిప్యూటీ సీఈవో గీత, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, నోడల్ అధికారి భారతి, తహసీల్దార్ ఫరూఖ్, ఎంపీడీఓ శశికళ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**- నూతనంగా గెలిచిన సర్పంచులను అభినందించిన ఎమ్మెల్యే**

**వేద న్యూస్, చొప్పదండి :**




కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. చొప్పదండి నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లో నూతనంగా గెలుపొందిన సర్పంచులు శనివారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను గంగాధర లోని ప్రజా కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సర్పంచులను ఎమ్మెల్యే శాలువాలతో సన్మానించి అభినందించారు. ఆయా గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించి సహకరిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీలో చేరికలు చొప్పదండి నియోజకవర్గం లోని వివిధ గ్రామాలకు బిఆర్ఎస్, బిజెపి పార్టీలకు చెందిన నూతన సర్పంచులు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గంగాధర ప్రజాకార్యాలయంలో నూతన సర్పంచులకు కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. చొప్పదండి నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించి సహకరిస్తామని భరోసా ఇచ్చారు.

# మ్యాకల శ్రీనివాస్ కు పరామర్శ

**వేద న్యూస్, చొప్పదండి :**



చొప్పదండి మండలం రుక్మాపూర్ మ్యాకల శ్రీనివాస్ తల్లి మ్యాకల లచ్చవ్వ ఇటీవల మరణించగా చొప్పదండి పట్టణ అధ్యక్షుడు, నియోజక ఇంచార్జి, పట్టణ నాయకులు కలిసి కుటుంబ సభ్యులు శ్రీని వాస్ ను కలిసి పరా మర్శించారు. చొప్పదండి మాల మహానాడు పట్టణ అధ్యక్షుడు సంభోజి సునీల్, ఉపాధ్యక్షుడు కుమార్, కనమల్ల చందు, యువ నాయకుడు కదారి అభిషేక్, కునమల్ల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదావశాత్తు ఓ వ్యక్తి మృతి..!

**వేద న్యూస్, రుద్రూర్ :**



రుద్రూర్ మండలం సులేమాన్ నగర్ గ్రామంలోని శ్రీ బసవేశ్వర ఆలయానికి వెళ్లే రహదారి ప్రక్కన ఉన్న ముళ్ల పొదలలో ప్రమాదవశాత్తు జారీ పడి ఓ వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై సాయన్న తెలిపారు. ఎస్సై సాయన్న తెలిపిన వివరాల ప్రకారం.. ఎడపల్లి గ్రామానికి చెందిన శ్రీను (43) అనే వ్యక్తి గత ఆరు నెలల నుండి కొందాపూర్ గ్రామంలో అత్త, మేనమామల వద్ద ఉంటూ కూలీ పని చేస్తుండేవాడని, ఆ రహదారి గుండా వెళ్తుండగా మూత్ర విసర్జన కొరకు వెళ్లి మద్యం మత్తులో ప్రమాదవశాత్తు ముళ్ల పొదలలో జారి పడి మృతి చెందనట్లు తెలిపారు. శ్రీను మృతి పై ఎలాంటి అనుమానాలు లేవని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు

# చిక్కడపల్లి సర్పంచ్ కు ఘన సన్మానం



**వేద న్యూస్, రుద్రూర్:**

రుద్రూర్ మండలంలోని చిక్కడపల్లి గ్రామ సర్పంచ్ గా గెలిచిన మచ్కురి రమేష్ ను శనివారం రుద్రూర్ మండల బీఆర్ ఎస్ నాయకులు శాలువా, పూలమాలలతో పుష్పగుచ్చం అందజేస్తూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రుద్రూర్ మండల బీర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గాండ్ల మధు, నాయకులు దౌర్ సాయిలు, శేఖర్, కన్నె ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిని గెలిపించండి



**వేద న్యూస్, శాయంపేట:**

శాయంపేట మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ అయినా శాయంపేటలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి బాసాని శాంత రవిని గెలిపించాలని మినిమం వేజెస్ అడ్వైజర్ మెంబర్ బాసాని చంద్రప్రకాష్ విలేకరుల సమావేశంలో తెలిపారు. సందర్భంగా బాసాని చంద్రప్రకాష్ మాట్లాడుతూ గ్రామంలో రెండు సంవత్సరాలుగా గ్రామ వ్యవస్థ కుంటపడింది అన్నారు. ముఖ్యంగా కోతుల బెడద, కుక్కల బెడద, డ్రైనేజ్ సమస్య, వీధి దీపాల సమస్య మేము వెంటనే పరిష్కరిస్తామని వారు తెలిపారు. మిగతా ఏదైనా సమస్య అయినా గత అనుభవం తో త్వరిత వేగంగా శాంతా రవితో కలిసి పరిష్కరిస్తామని వారు తెలిపారు. యువకులు, గ్రామ ప్రజలు, విద్యావేత్తలు బాసాని శాంత రవిని గెలిపించాలని వారు కోరారు.

# ప్రజల శ్రేయస్సు కోసం ఆలోచించాలి

**వేద న్యూస్, కమలాపూర్ :**

హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో శనివారం మేడ్చల్ మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ ప్రెస్ మీట్ ను ఉద్దేశించి మాట్లాడుతూ ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కమలాపూర్ మండలంలో ఐదు సర్పంచ్ స్థానాలను తమ మద్దతు ఇచ్చి గెలిపించినట్లు తెలిపారు. ఈ పంచాయతీ ఎన్నికలు పార్టీలతో, పార్టీ గుర్తులతో సంబంధం లేకుండా ఉంటాయని ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు వారికి ఉండే సంబంధాల మీద, ప్రజల ఆదరణ మీద ఆధారపడి ఉంటుందని అన్నారు. చాలామంది అభ్యర్థులు ఏ పార్టీ మద్దతు లేకుండా స్వతంత్రంగా పోటీ చేసి ప్రజల మద్దతుతో, ప్రజల ఆదరణతో స్వతంత్రంగా గెలిచారని, వారు గెలిచాక అధికార పార్టీ వారికి 5 లక్షలు, 10 లక్షలు ఇచ్చి వారిని పార్టీలోకి చేర్చుకునేందుకు చిల్లర ప్రయత్నాలు చేస్తున్నారని స్వతంత్రంగా పోటీ చేసి గెలిచిన అభ్యర్థులు స్వతంత్రంగా పోటీ చేస్తేనే ప్రజలు ఆదరించారని ఇప్పుడు వారి నమ్మకాన్ని కాదని వేరే ఇతర పార్టీలోకి వెళ్లడం సరైనది కాదని అన్నారు. ప్రజల శ్రేయస్సు గురించి మొదటగా ఆలోచించాలని హితవు పలికారు. సాధారణంగా స్థానిక ఎన్నికలు అధికార పార్టీకి కొంచెం అనుకూలంగా ఉండటం సహజం. ఎందుకంటే స్థానికంగా కొన్ని పనులు అధికార పార్టీ అండతో జరుగుతాయని నమ్మకంతో అలా జరుగుతుంది. సింగరేణి కి సంబంధించిన పైసలను సీఎం రేవంత్ రెడ్డి ఫుట్ బాల్ ఆట పేరిట అనవసరంగా నిధులను దుర్వినియోగం చేస్తున్నారని, ఆ పైసలతో సింగరేణి కాలరీస్ క్వార్టర్స్ అభివృద్ధి చేయొచ్చని అలా కాకుండా తన ఇష్టా రీతిగా పైసలు ఖర్చు పెడుతున్నాడని, రాష్ట్రంలో కొత్తగా పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఇంతవరకు పెన్షన్ ఇవ్వలేదని, వంట గ్యాస్ కు సంబంధించి సబ్సిడీ డబ్బులు పడట్లేదు అని, రైతు రుణమాఫీ, రైతు భరోసా పథకాలు పూర్తిస్థాయిలో అమలు కావట్లేదని, గ్రామపంచాయతీ సిబ్బందికి జీతాలు ఇవ్వ లేని



పరిస్థితి ఉందని విమర్శించారు. డబ్బులు, మద్యం ముఖ్యం కాదని ప్రజలకు సేవ చేసే గుణం ముఖ్యమని అలాంటి గుణం ఉన్న వ్యక్తులను చూసి ఓటు వేసి గెలిపించుకోవాలని లేదంటే ఊరికి చాలా నష్టం జరిగే అవకాశం ఉందని, ఇప్పుడు బిజెపి మద్దతు ఉన్న అభ్యర్థులను గెలిపించినట్లే మిగతా విడతలలో జరిగే ఎన్నికల్లో కూడా బిజెపి మద్దతు కలిగిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. తన సొంతూరు అయిన కమలాపూర్ లో బిజెపి పార్టీ మద్దతు ఉన్న అభ్యర్థిని ఓడించాలని ఎన్నో ప్రయత్నాలు చేశారని, కానీ కమలాపూర్ ప్రజలు ఒక పేదింటి బిడ్డని గొప్ప మెజార్టీతో గెలిపించుకున్నారని ఆ గొప్పతనం ప్రజలదే అని అన్నారు. ముందు ముందు జరగబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలలో కూడా మరింత ఉత్సాహంతో పనిచేసి భారతీయ జనతా పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ తెలిపారు.

# ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా పటిష్ట భద్రత

**వేద న్యూస్ మెదక్ జిల్లా:**

నేడు జిల్లాలో జరగనున్న రెండవ విడత పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు మెదక్ జిల్లా పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ తెలిపారు. ఎన్నికల భద్రతా ఏర్పాట్లలో భాగంగా జిల్లావ్యాప్తంగా సుమారు 750 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో భారీ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.చేగుంట పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన ఎన్నికల అవగాహనా కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలోని పోలీస్ అధికారులు, బందోబస్తు సిబ్బంది తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ,ఎన్నికలు ఎలాంటి అవాంతరాలు లేకుండా పూర్తయ్యేలా నిబద్ధతతో పనిచేయాలని,పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతను మరింత పటిష్టం చేస్తామని, మహిళలు, వృద్ధులు, వికలాంగ ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రత్యేక చొరవ చూపాలని తెలిపారు.జిల్లాలోని పోలింగ్ కేంద్రాలను క్రిటికల్, సాధారణ కేంద్రాలుగా విభజించి, వాటి ప్రాధాన్యతను బట్టి అదనపు పోలీస్ బలగాలను మోహరించినట్లు తెలిపారు.ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ప్రత్యేక నిఘా బృందాలు, రూట్ మొబైల్ పార్టీలు, స్ట్రైకింగ్ ఫోర్స్ లు, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నాలు, సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎస్పీ వివరించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన వారిపై ఎలాంటి ఉపేక్ష లేకుండా కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రామాయంపేట్ సీఐ వెంకట రాజా గౌడ్, ఎస్బి ఇన్స్పెక్టర్ సందీప్ రెడ్డి, ఎసై చైతన్య కుమార్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.




- ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు

# సర్పంచ్ సునీత - శేఖర్ కు ఘన సన్మానం

**వేద న్యూస్, రుద్రూర్ :**



రుద్రూర్ గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన ఇందూరు సునీత-ఇందూరు చంద్రశేఖర్ దంపతులు శనివారం శ్రీ విఠలేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వారి విజయాన్ని పురస్కరించుకుని ఆలయ కమిటీ, శ్రీ సార్వజనిక్ గణేష్ మండలి ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు. సర్పంచ్ దంపతులకు శాలువా, పూలమాలలతో శుభాకాంక్షలు తెలిపారు.

# సర్పంచ్ కుర్లెపు గంగాధర్ కు ఘన సన్మానం



**వేదా న్యూస్, రుద్రూర్:** రుద్రూర్ మండలంలోని అంబం బీజేపీ పార్టీ గ్రామ సర్పంచ్ గా కుర్లెపు గంగాధర్ గెలుపొందడంతో, రుద్రూర్ మండల బీజేపీ పార్టీ కార్యాలయంలో శనివారం సర్పంచ్ కుర్లెపు గంగాధర్ కు రుద్రూర్ మండల అధ్యక్షులు ఆలపాటి హరికృష్ణ శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువా, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ ప్రశాంత్ గౌడ్, నియోజకవర్గ సీనియర్ నాయకులు ప్రకాష్ పటేల్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె దవాఖాన ఆకస్మిక తనిఖీ

**వేద న్యూస్,ఇల్లంతకుంట:**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని పల్లె దవాఖానలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, ఓపీ రిజిస్టర్, మందులు ఇచ్చే గది, వ్యాక్సిన్లు, మందుల స్టోర్ రూంలో పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణ మొత్తం శుభ్రంగా ఉండాలని ఆదేశించారు. వైద్యానికి వచ్చిన పలువురు రోగులతో మాట్లాడి సేవలపై ఆరా తీశారు. డాక్టర్, సిబ్బంది అందుబాటులో ఉంటూ.. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు.

# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణ

**వేద న్యూస్, జగిత్యాల :**



జగిత్యాల పట్టణానికి చెందిన 41 మంది లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 12 లక్షల 54వేల రూపాయల విలువగల చెక్కులను లబ్ధిదారులకు జగిత్యాల మోతే రోడ్డు పార్టీ కార్యాలయం లో జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, గోలి శ్రీనివాస్ నాయకులు క్యాదసు నాగయ్యా, చెట్పల్లి సుధాకర్, బద్దం జగన్ మోహన్ రెడ్డి, కుసరి అనిల్, పంబల రాము బోడ్ల జగదీష్, ఎఫ్సీఎస్ చైర్మెన్ గుమ్ముల అంజయ్య, దుమాల రాజ్ కుమార్, శరత్ రావు,కోరే గంగమల్లు ప్రభత్ సింగ్, ఠాగూర్, కూతురు రాజేష్, క్యాదసు నవీన్, అహమ్మద్, రామకృష్ణ రెడ్డి, జి.వేణు ఏనుగుల రాజు, గట్టు రాజు, ఈశ్వర్ గౌస్, జంగిలి శశి చిట్ల మనోహర్, రహీం, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్లను ఆకట్టుకునేలా గ్రీన్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద**


**వేద న్యూస్, వరంగల్ ప్రతినిధి :**




వరంగల్ జిల్లాలో రెండో విడతలో నేడు (ఆదివారం) జరగనున్న ఎన్నికల కు పలు పోలింగ్ కేంద్రాలను గ్రీన్ పోలింగ్ కేంద్రాలుగా సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో రెండో విడత లో నాలుగు మండలాల్లో నిర్వహించనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రతి మండలానికి రెండు చొప్పున హరిత (గ్రీన్) పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. గ్రీన్ పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లను ఆకుపచ్చని తోరణాలతో స్వాగతం పలుకుతూ గ్రీన్ మ్యాట్లు వేశారు. ఈ పోలింగ్ కేంద్రాల ముందు ఓటర్లను ఆకట్టుకునే విధంగా ముగ్గులు వేశారు. అదేవిధంగా వయో వృద్ధులు, దివ్యంగుల సౌకర్యం కొరకు విల్ చైర్ లను ఏర్పాటుచేశారు. ఈ మేరకు గీసుకొండ మండలం గీసుకొండ, గంగాదేవిపల్లి పోలింగ్ కేంద్రాలు,దుగ్గొండి మండలం వెంకటాపూర్, దేశాయిపల్లి పోలింగ్ కేంద్రాలు, నల్లబెల్లి మండలం: నల్లబెల్లి సుమంగళి ఫంక్షన్ హాల్, నందిగామ పోలింగ్ కేంద్రాలు, సంగెం మండలం సంగెం జడ్పీ హై స్కూల్, మొండ్రాయి పోలింగ్ కేంద్రాలు ఓటర్లను ఆకట్టుకునేలాహరిత పోలింగ్ కేంద్రాలుగా తీర్చిదిద్దినట్లు కలెక్టర్ తెలిపారు. ఆహ్లాదకరమైన, వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని ఓటర్లను కలెక్టర్ కోరారు.

# ఘనంగా ప్రారంభమైన అంతర్జాతీయ వైద్య సదస్సు

**వేద న్యూస్, హైదరాబాద్ :**



తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్–ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కన్వెన్షన్ 2025 ప్రారంభ కార్యక్రమం హైదరాబాద్ లోని ఏఐజీ ఆసుపత్రిలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ముఖ్య అతిథిగా హాజరై, కన్వెన్షన్ ను అధికారికంగా ప్రారంభించారు. వైద్య రంగంలో జ్ఞాన పరస్పర మార్పిడి కోసం ఇలాంటి అంతర్జాతీయ సదస్సులు కీలకమని గవర్నర్ పేర్కొన్నారు. ఈ కన్వెన్షన్‌కు ప్రపంచంలోని వివిధ దేశాల నుంచి వచ్చిన అనేక మంది ప్రముఖ వైద్యులు పాల్గొన్నారు. వైద్య సేవలు, పరిశోధన, ఆవిష్కరణల రంగాల్లో విశేష కృషి చేసిన డాక్టర్లను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. వారి అనుభవం, నైపుణ్యం యువ వైద్యులకు మార్గదర్శకంగా నిలుస్తుందని వక్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐజీ ఆసుపత్రి ఛైర్మన్, పద్మ విభూషణ్ అవార్డు గ్రహీత డాక్టర్ డి. నాగేశ్వర రెడ్డి సంస్థ చేపడుతున్న ఆధునిక పరిశోధనలు, అత్యాధునిక వైద్య ఆవిష్కరణలను ప్రదర్శించారు. ఏఐజీ ఆసుపత్రి ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందడానికి కారణమైన వైద్య సాంకేతిక పురోగతిని ఆయన వివరించారు. వైద్య రంగంలో నూతన ఆలోచనలు, పరిశోధన ఫలితాలు, గ్లోబల్ అనుభవాలను పంచుకునే వేదికగా ఈ కన్వెన్షన్ నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఇలాంటి సమావేశాలు దోహదపడతాయని వారు అభిప్రాయపడ్డారు

# పంచాయతీ ఎన్నికలకు వెళ్తుండగా యాక్సిడెంట్..

**- ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి**

**మెదక్ వేద న్యూస్ :**




మెదక్ జిల్లాలో దారుణం జరిగింది. పెద్ద శంకరంపేట వద్ద బైక్‌ను గుర్తు తెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు దుర్మరణం చెందారు.మృతులను కామారెడ్డి జిల్లా మాగి గ్రామానికి చెందిన లింగమయ్య, సాయవ్వ, సాయి, మానసగా గుర్తించారు. రేపు జరగబోయే రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది.

# ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

**– కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**వేద న్యూస్, వరంగల్ ప్రతినిధి :**





రెండవ విడతలో నేడు (ఆదివారం) నిర్వహించునున్న గ్రామపంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు. గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు-2025 లో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గీసుకొండ మండలంలోని గీసుగొండ జెడ్పిహెచ్ఎస్, సంగెం మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్, దుగ్గొండి మాండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలల్లో నల్లబెల్లి మండలంలోని సుమంగళీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ప్రతి కౌంటర్ ను కలెక్టర్ ఏర్పాట్లను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలు ఉంటే జోనల్, రూట్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. రూట్, జోనల్, నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని అన్నారు. పోలింగ్ సిబ్బంది చెక్ లిస్ట్ ప్రకారం తమకు అందజేసే సామాగ్రిని జాగ్రత్తగా క్షుణ్ణంగా పరిశీలిం చుకో వాలని, అదనపు సామాగ్రి ఆర్.ఓ జోనల్ అధికారుల వద్ద ఉంటుందని అవ సరమైన వారు ఆయా అధికారులను సంప్రదించాలని తెలిపారు. ఫామ్ 9 ప్రకారం సిబ్బంది తప్పనిసరిగా బ్యాలెట్ బాక్స్ చెక్ చేసుకోవాలని , పోలింగ్ , కౌంటింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం అంది ంచిన సామాగ్రిని జాగ్రత్తగా సీల్ చేసి డిపాజిట్ చేయాలని పేర్కొ న్నారు. సిబ్బందికి సందేహాలు ఉంటే డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో ప్రత్యేకం గా ట్రైనింగ్ కూడా ఏర్పాటు చేశామని వాటి ద్వారా సందేహాలను నివృత్తి చేసుకొని ఎలాంటి పొరపాట్లు లేకుండా పోలింగ్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రాం రెడ్డి, మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, తహసీల్దార్లు, ఇతర ఎన్నికల సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# మామను కొట్టి చంపిన అల్లుడు..!

**– అల్లుడు సహా అతని తల్లిదండ్రులను అరెస్టు చేసిన పోలీసులు**

**వేద న్యూస్, మహబూబాబాద్ :**



వరకట్న వేధింపుల నేపథ్యంలో చోటుచేసుకున్న దారుణ ఘటనలో మామను కొట్టి చంపిన అల్లుడు సహా అతని తల్లిదండ్రులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ విషయాన్ని మహబూబాబాద్ టౌన్ డీఎస్పీ ఎన్. తిరుపతి రావు శనివారం వెల్లడించారు. బోజ్యా తండా, మర్రిగూడెం గ్రామం (గార్ల మండలం)కు చెందిన బానోత్ లాలూ నాయక్ మహబూబాబాద్ పాత కలెక్టర్ ఆఫీస్ ప్రాంతంలోని బాలాజీ హిల్స్‌లో నివాసం ఉంటున్నారు. ఆయన కూతురు శ్రీ సాయి లహరిని కురవి మండలం గుండ్రాతిమడుగు పెద్ద తండాకు చెందిన గూగులోత్ గాంధీబాబు (ప్రస్తుతం మిలిటరీ కాలనీ, మహబూబాబాద్)తో వివాహం చేశారు. వివాహం జరిగినప్పటి నుంచే అదనపు కట్నం, బంగారం తేవాలంటూ గాంధీబాబు తన తల్లిదండ్రులు, చెల్లితో కలిసి శ్రీ సాయి లహరిని శారీరకంగా, మానసికంగా వేధింపులకు గురి చేశారని పోలీసులు తెలిపారు. ఈ వేధింపులపై బాధితురాలు మహబూబాబాద్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో వరకట్న వేధింపుల కేసు నమోదు చేయగా, పెద్దమనుషుల సమక్షంలో సర్దుబాటు చేసి ఆమెను తిరిగి అత్తింటికి పంపారు. అయినప్పటికీ వేధింపులు కొనసాగడంతో పాటు కేసు వెనక్కి తీసుకోవాలని ఒత్తిడి తెచ్చినట్లు పేర్కొన్నారు. డిసెంబర్ 11న రాత్రి శ్రీ సాయి లహరిపై మళ్లీ దాడికి యత్నించగా, ఆమె వెంటనే తండ్రి లాలూ నాయక్‌కు సమాచారం ఇచ్చింది. దీంతో లాలూ నాయక్ తన కుమారుడు ప్రదీప్‌తో కలిసి మిలిటరీ కాలనీలోని నిందితుల ఇంటికి వెళ్లారు. అక్కడ గాంధీబాబు, అతని తల్లిదండ్రులు ముగ్గురు కలిసి లాలూ నాయక్, ప్రదీప్‌లపై మాకుమ్మడిగా దాడి చేశారు. తీవ్ర గాయాల పాలైన లాలూ నాయక్ డిసెంబర్ 12న తెల్లవారుజామున చికిత్స పొందుతూ ఆసుపత్రిలో మృతి చెందారు.ఈ ఘటనపై మృతుడి కుమారుడు ప్రదీప్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ జి. మహేందర్ రెడ్డి కేసు నమోదు చేసి, 24 గంటల్లోనే నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. వేగంగా దర్యాప్తు పూర్తి చేసిన టౌన్ ఇన్స్పెక్టర్, టౌన్ ఎస్సై ఎస్కే షకీర్ మరియు సిబ్బందిని డీఎస్పీ ఎన్. తిరుపతి రావు అభినందించారు.

# విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు..!

కనీస స్పందన లేదని విమర్శించారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రచారం చేస్తున్న 'విజన్ 2047'పై ఘాటు వ్యాఖ్యలు చేసిన హరీష్ రావు, ఇది విజన్ 2047 కాదని, విద్యార్థుల పాలిట 'పాయిజన్ 2047'గా మారిందన్నారు. టీవీ యాడ్లు, పేపర్ యాడ్లలో తెలంగాణ రైసింగ్ అని చెప్పుకుంటున్నారని, కానీ వాస్తవంలో గురుకుల, ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు హాస్పిటల్స్‌లో ఫాలింగ్ అవుతున్నారని అన్నారు. అవినీతిలో, అరాచకంలో, అహంకారంలో మాత్రమే రైసింగ్ కనిపిస్తోందని విమర్శించారు.గురుకులాల్లో పిల్లలకు కడుపునిండా అన్నం పెట్టే బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేసిన హరీష్ రావు, కేసీఆర్ హయాంలో సన్నబియ్యంతో నాణ్యమైన ఆహారం అందేదని గుర్తు చేశారు. ఇప్పుడు దొడ్డు బియ్యం పెడుతున్నారని, అన్నం సరిగా ఉడకడం లేదని, సరైన భోజనం ఇవ్వడం లేదని విద్యార్థులే చెబుతున్నారని అన్నారు. ఆసుపత్రిలో చేరిన విద్యార్థులు తిరిగి హాస్టల్‌కు వెళ్లేందుకు భయపడుతున్న పరిస్థితి ఉందని పేర్కొన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పేరుతో వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని ప్రభుత్వం చెబుతోందని, అప్పటివరకు పిల్లలు ఎలా బతకాలని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ఫుట్‌బాల్ ఆడడంలో బిజీగా ఉన్నారని, కోట్ల రూపాయలు ఖర్చు చేసి స్టేడియాలు కట్టించుకుంటున్నారని విమర్శించారు. ఆ డబ్బుతో కనీసం ఒక పూటైనా విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టలేరా అని ప్రశ్నించారు.అలాగే రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలు, విద్యార్థుల మరణాలు, వివిధ వర్గాల ఉద్యమాలపై స్పందించని నాయకత్వం ఫుట్‌బాల్ మ్యాచ్‌ల కోసం మాత్రం ప్రత్యేక విమానాల్లో వస్తోందని హరీష్ రావు మండిపడ్డారు. కలుషిత ఆహారంతో బాధపడుతున్న విద్యార్థుల కన్నీళ్లను చూడాలని, గురుకులాల్లో పురుగుల అన్నం తింటున్న పిల్లల పరిస్థితిని చూసి అయినా ప్రభుత్వం మేల్కోవాలని డిమాండ్ చేశారు. మొత్తంగా విద్యాశాఖ మంత్రిగా, ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పూర్తిగా విఫలమయ్యారని హరీష్ రావు వ్యాఖ్యానించారు. త్రీ ట్రిలియన్ ఎకానమీ, ఫ్యూచర్ సిటీ అంటూ గొప్పలు చెప్పడం కాదని, ముందుగా హాస్టల్ పిల్లలకు పురుగులు లేని నాణ్యమైన ఆహారం పెట్టాలని ఆయన స్పష్టం చేశారు.

# ఇండిగో కార్యకలాపాలు మళ్లీ పుంజుకున్నాయి

**న్యూఢిల్లీ, వేద న్యూస్ :**




ప్రముఖ విమానయాన సంస్థ ఇండిగో కార్యకలాపాలు మళ్లీ సాధారణ స్థితికి చేరుకున్నాయి. వరుసగా రెండో రోజు కూడా 2 వేలకుపైగా విమానాలను నడిపినట్లు శనివారం ఇండిగో ఒక ప్రకటనలో వెల్లడించింది. ఇటీవల ఎదురైన అంతరాయాల నేపథ్యంలో ప్రయాణికులకు ఏర్పడిన ఇబ్బందులు తగ్గుముఖం పట్టాయని సంస్థ తెలిపింది.గత ఐదు రోజులుగా కార్యకలాపాలు నిలకడగా కొనసాగుతున్నాయని, ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా సవరించిన షెడ్యూల్ ప్రకారం రోజుకు 2 వేలకుపైగా విమానాలను ఆపరేట్ చేస్తున్నట్లు ఇండిగో వివరించింది. ప్రస్తుతం సంస్థ సేవలు అందిస్తున్న మొత్తం 138 గమ్యస్థానాలకు విమానాలు అందుబాటులో ఉన్నాయని, సమయపాలన కూడా సాధారణ స్థాయికి చేరిందని పేర్కొంది.డిసెంబర్ 8న 1,700కి పైగా విమానాలను నడిపిన ఇండిగో, ఆ తర్వాత క్రమంగా సంఖ్యను పెంచుకుంటూ వచ్చిందని తెలిపింది. డిసెంబర్ 12న 2,050కి పైగా విమానాలు నడవగా, కేవలం రెండు సర్వీసులు మాత్రమే సాంకేతిక కారణాలతో రద్దయ్యాయని వెల్లడించింది. డిసెంబర్ 13న కూడా 2,050కి పైగా విమానాలు నడవనున్నట్లు అంచనా వేసింది.ఇటీవల కార్యకలాపాల్లో ఏర్పడిన వైఫల్యాల కారణాలను లోతుగా విశ్లేషించేందుకు 'చీఫ్ ఏవియేషన్ అడ్వైజర్స్ ఎల్ఎల్‌సీ' అనే స్వతంత్ర ఏవియేషన్ కన్సల్టెన్సీని నియమించినట్లు ఇండిగో ప్రకటించింది. భవిష్యత్తులో ఇలాంటి అంతరాయాలు పునరావృతం కాకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని సంస్థ స్పష్టం చేసింది.

# దివ్యాంగుల సాధికారతే ప్రభుత్వ ప్రథమ లక్ష్యం

**- దివ్యాంగులకు సహాయక పరికరాల పంపిణీ చేసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**

**వేద న్యూస్, హైదరాబాద్ :**

ఖైరతాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దివ్యాంగులకు సహాయక పరికరాలు, ట్రైసైకిళ్లు, ఈ-ట్రైసైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల సాధికారత, గౌరవం, సమగ్ర భాగస్వామ్యానికి కేంద్ర ప్రభుత్వం అంకితభావంతో పని చేస్తోందని స్పష్టం చేశారు. పంపిణీ చేసిన ఈ సహాయక పరికరాలు దివ్యాంగులకు స్వతంత్ర జీవనం సాగించేందుకు దోహదపడతాయని, ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవాన్ని పెంపొందిస్తాయని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. దివ్యాంగుల్లో అపారమైన ప్రతిభ ఉందని, దాన్ని వెలికి తీసేందుకు అవసరమైన అవకాశాలు, ప్రోత్సాహం, మద్దతు కల్పించడం ప్రభుత్వంతో పాటు సమాజం మొత్తం బాధ్యత అని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దివ్యాంగుల పట్ల దేశ దృక్పథంలో గణనీయమైన మార్పు వచ్చిందని కిషన్ రెడ్డి తెలిపారు. దివ్యాంగులను దయతో కాదు, హక్కులు కలిగిన పౌరులుగా చూసే విధానాన్ని ప్రభుత్వం బలోపేతం చేసిందని చెప్పారు.సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న ఏడీఐపీ పథకం, రాష్ట్రీయ వయోశ్రీ యోజనల ద్వారా నాణ్యమైన సహాయక




పరికరాలు దివ్యాంగులకు అందుతున్నాయని వివరించారు. భవిష్యత్తులో కూడా దివ్యాంగులు సమాజంలో సమానంగా ముందుకు సాగేలా కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

# సంస్థల నిర్మాణమే నిజమైన నాయకత్వం

- **నారా బ్రహ్మణి**
- **'మోస్ట్ పవర్‌ఫుల్ ఉమెన్ ఇన్ బిజినెస్' అవార్డు ప్రదానం**
- **మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహిస్తున్న బిజినెస్ టుడేకు కృతజ్ఞతలు**

**వేద న్యూస్, డెస్క్ :**



బిజినెస్ టుడే నిర్వహించిన 'మోస్ట్ పవర్‌ఫుల్ ఉమెన్ ఇన్ బిజినెస్' అవార్డ్స్ కార్యక్రమంలో బ్రహ్మణి నారాకు విశిష్ట గౌరవం లభించింది. ముంబయిలో ఆమెను ప్రతిష్టాత్మక అవార్డుతో సత్కరించారు. దేశవ్యాప్తంగా మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహించే వేదికగా ఈ అవార్డులు గుర్తింపు పొందాయి. ఈ సందర్భంగా బ్రహ్మణి నారా మాట్లాడుతూ, తనకు లభించిన ఈ గౌరవం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. తన దృష్టిలో నాయకత్వం అనేది కేవలం పదవులు కాదు, దీర్ఘకాలికంగా నిలిచే సంస్థలను నిర్మించడం, బాధ్యతాయుతంగా విలువ సృష్టించడం, అలాగే ప్రజలను శక్తివంతం చేయడమేనని అన్నారు. ఇటువంటి ఆలోచనలతో ముందుకు సాగడమే తన లక్ష్యమని వెల్లడించారు. మహిళా నాయకులను ప్రోత్సహిస్తూ, వారి విజయాలను దేశవ్యాప్తంగా వెలుగులోకి తీసుకొస్తున్న బిజినెస్ టుడే సంస్థకు బ్రహ్మణి నారా కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డులు మహిళలకు మరింత ప్రేరణనిచ్చేలా ఉన్నాయని ఆమె అభిప్రాయపడ్డారు. అలాగే నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ వేదికపై అనుభవాలను పంచుకోవడం ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. పరస్పర అనుభవాల పంచుకోవడం ద్వారా నేర్చుకునే అవకాశం లభించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం వ్యాపార రంగంలో మహిళల పాత్ర మరింత బలపడుతోందనడానికి నిదర్శనంగా నిలిచిందని విశ్లేషకులు అంటున్నారు.

# ఈటల రాక.. కనగర్తిలో కదనోత్సాహం

- **సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో ఎంపీ రాజేందర్**
- **అఅభ్యర్థి రామంచ రాజేందర్‌ను గెలిపించాలని కోరిన మాజీ మంత్రి**
- **బ్యాట్ గుర్తుకు ఓటేయాలని ప్రజలకు అభ్యర్థన..**



**వేద న్యూస్, ఇల్లందకుంట:**

ఎంపీ ఈటల రాజేందర్ రాకతో ఇల్లందకుంట మండల పరిధిలోని గ్రామాల్లో బిజెపి కార్యకర్తలు నేతల్లో ఉత్సాహం నెలకొన్నది. హుజురాబాద్ అడ్డా ఈటల గడ్డ.. అని ఎంపీ వర్గీయులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కనగర్తి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి సంపత్ ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో పలుకుబడిని సంపాదించుకున్నారు. ఈ క్రమంలో మాజీ మంత్రి ఈటల రాజేందర్ మద్దతుతో గ్రామంలో రాజకీయం బాగా హీట్ ఎక్కింది. ఆయన వైపే మొత్తంగా జనం ముగ్గు చూపే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నట్టు పలువురు అభిప్రాయపడుతున్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారికి సమస్యల పరిష్కారానికి కృషి చేసే ప్రజాసేవకులకే ప్రజలు మద్దతు ఇవ్వాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కోరారు. శనివారం ఆయన ఇల్లందకుంట మండల పరిధిలోని కనగర్తి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి రామంచ సంపత్ కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. గ్రామ పరిధిలోని ప్రజలతో కలిసి కొంత దూరం నడిచి... సర్పంచ్ అభ్యర్థి సంపత్ కు సపోర్టు చేయాలని జనాన్ని కోరారు. గ్రామ పరిసరాల్లో కలియదిరిగిన అనంతరం ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. సర్పంచ్ అభ్యర్థి రామం చ సంపత్, వార్డు మెంబర్లుగా బరి లో నిలిచిన బీజేపీ బలపరిచిన వారిని ఎన్నుకోవాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి సంపత్ రామంచ, గ్రామ నాయకులు ,కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**సంపత్ గెలుపుపై కార్యకర్తల ధీమా**

మొత్తంగా సర్పంచ్ ఎన్నికల తో గ్రామ రాజకీయం రసవత్తరంగా మారింది. ఈటల రాకతో జోష్ నెలకొన గా, రాజకీయ సమీకరణాలు వేగంగా మారి ఈటల రాజేందర్ బలపరిచిన అభ్యర్థులకు ప్రజాక్షేత్రంలో మద్దతు పెరుగుతున్నట్టు పలువురు పేర్కొంటున్నారు. 20 ఏళ్ల నుంచి తన వెంట నడుస్తున్న సంపత్ కు మద్దతు పెరిగేలా ఈటల రాజేందర్ ప్రచారం కచ్చితంగా దోహదపడుతుందని కార్యకర్తలు ధీ మా వ్యక్తం చేస్తున్నారు. కనగ ర్తి గ్రామ ప్రథమ పౌరుడిగా చక్కటి సేవలను సంపత్ అందిస్తారని పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే సర్పంచ్ గా సంపత్ గెలుపు ఖాయమని ఆయన వర్గీయులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.



# కలెక్టరేట్ లో వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్ల పరిశీలన

**వేద న్యూస్, వరంగల్ ప్రతినిధి :**



వరంగల్ జిల్లాలో రెండవ విడతలో భాగంగా నల్లబెల్లి, దుగ్గొండి, సంగెం, గీసుగొండ మండలాల్లో నేడు (ఆదివారం) నిర్వహించనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా, 74 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ ప్రక్రియను వెబ్‌కాస్టింగ్ ద్వారా లైవ్‌గా పర్యవేక్షించేందుకు అవసరమైన ఏర్పాట్లను శనివారం జిల్లా కలెక్టరేట్‌లో ని కాన్ఫరెన్స్ హాల్లో సిద్ధం చేశారు. ఈ వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లను సాధారణ ఎన్నికల అబ్జర్వర్ బాల మాయాదేవితో కలిసి వరంగల్ జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద పరిశీలించారు. ఈ సందర్భంగా వెబ్‌కాస్టింగ్ ద్వారా ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు తీసుకున్న సాంకేతిక ఏర్పాట్లపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ రోజున ఎటువంటి సాంకేతిక లోపాలు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు సక్రమంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహక అధికారి రామ్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి కల్పన తదితర అధికారులు పాల్గొన్నారు.

# అందరినీ కలుస్తూ.. ఆత్మీయంగా ఓటు అభ్యర్థిస్తూ..

- **ప్రచారంలో దూసుకెళ్తున్న సర్పంచ్ అభ్యర్థి రామంచ రాజు**
- **కత్తెర గుర్తుకు ఓటేయాలని గడపగడపకు తిరుగుతూ ప్రచారం**





**వేద న్యూస్, ఇల్లందకుంట:**

ప్రజాసేవే ధ్యేయంగా సర్పంచ్ అభ్యర్థిగా బరిలోకి దిగిన సర్పంచ్ అభ్యర్థి రామంచ రాజయ్య(రాజు) ప్రచారంలో దూసుకెళ్తున్నారు. కనగర్తి గ్రామ ప్రజలందరినీ కలుస్తూ.. ఆత్మీయంగా ఓటు అభ్యర్థిస్తున్నారు. కత్తెర గుర్తుకు ఓటేయాలని కోరుతూ గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్నారు.

**ఆశీర్వాదాలు పొందుతూ.. ముందుకెళ్తున్న యువలీడర్**

ప్రచారంలో భాగంగా సర్పంచ్ అభ్యర్థి రామంచ రాజు ఓటు అభ్యర్థిస్తూ.. ప్రజల ఆశీర్వాదాలు పొందుతూ ముందుకు సాగుతున్నారని ఈ సందర్భంగా పలువురు పేర్కొంటున్నారు. కనగర్తి గ్రామ ప్రజల సంక్షేమం, అభివృద్ధి దిశగా తమ అడుగులు ఉంటాయని, అవినీతికి తావు లేకుండా పరిపాలన అందిస్తామని హామీనిస్తున్నారు. తాను విద్యావంతుడినని, గ్రామ ప్రజల సమస్యలపై అవగాహన ఉన్న వ్యక్తిని అని, ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకు .. చిత్తశుద్ధితో శక్తివంచన లేకుండా కృషి చేస్తామని సర్పంచ్ అభ్యర్థి రాజు ఈ సందర్భంగా వెల్లడిస్తున్నారు.

**యువతను రాజకీయాల్లో ప్రోత్సహించాలి**

యువతను రాజకీయాల్లో ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, యువకులు రాజకీయాల్లో ఉంటే సరికొత్త రాజకీయం ఉంటుందని, ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు సంపూర్ణంగా అందే విధంగా చిత్తశుద్ధితో తాను పని చేస్తానని సర్పంచ్ అభ్యర్థి రామంచ రాజు పేర్కొంటున్నారు. ప్రచారంలో భాగంగా రాజు అన్ని వర్గాల ప్రజలను కలుస్తూ.. స్పష్టమైన హామీలతో ముందుకెళ్తున్నారు. సం'క్షేమం'తో పాటు అభివృద్ధి ఎజెండాను వివరిస్తూ.. రాజు.. ప్రచారపర్వాన్ని హోరెత్తిస్తున్నారు. ఈ నేపథ్యంలో కనగర్తి సర్పంచ్‌గిరి రసవత్తర పోరు నెలకొందనే అభిప్రాయాలను గ్రామస్తులు వ్యక్తం చేస్తున్నారు. అయితే, యువనాయకుడు, విద్యావంతుడు, ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న రామంచ రాజును సర్పంచ్‌గా గెలిపిస్తే బాగుంటుందని ఆయన వర్గీయులు ప్రచారంలో ప్రజల మద్దతను కూడగడుతున్నారు.

# ఒక్క అవకాశమివ్వండి..

- **గ్రామాన్ని అగ్రగామిగా నిలుపుతాం**
- **కత్తెర గుర్తుకు ఓటేసి ఆశీర్వదించండి**
- **సర్పంచ్ అభ్యర్థి పూజ రాజేందర్**





**వేద న్యూస్, సుల్తానాబాద్:**

కష్టం విలువ తెలిసిన వ్యక్తిగా ఉన్న తాము.. పేదలందరికీ న్యాయం చేసేలా తమ వంతు కృషిని చిత్తశుద్ధితో పని చేస్తామని కాట్నపల్లి సర్పంచ్ అభ్యర్థి పూజ రాజేందర్ కోరుతున్నారు. ప్రచారంలో వారు ముందు వరుసలో దూసుకెళ్తున్నారు. కాట్నపల్లి గ్రామంలో గడపగడపకు తిరుగుతూ ప్రజలందరి ఆశీస్సులు కోరుతున్నారు. నిండు మనసుతో ప్రతీ ఒక్కరూ తమకు మద్దతు తెలపాలని అభ్యర్థిస్తున్నారు. కత్తెర గుర్తుకు ఓటేసి తమను భారీ మెజారిటీతో సర్పంచ్‌గా గెలిపించాలని పూజ రాజేందర్ కోరుతున్నారు. తమ ఇంటి ఆడబిడ్డగా ప్రతీ ఒక్కరూ తమను ఆదరించాలని సర్పంచ్ అభ్యర్థి పూజ రాజేందర్ కోరుతున్నారు. శనివారం సర్పంచ్ అభ్యర్థి పూజ రాజేందర్ దంపతులు గ్రామంలో గడపగడప తిరుగుతూ.. ఓట్లు అభ్యర్థించారు.

# బీమా సొమ్మే ప్రాణం తీసింది.. ప్రమాదమని ముసుగేసిన ఘోర హత్య

**అమరావతి, వేద న్యూస్:**




డబ్బు కోసం సొంత బంధాలను కూడా తుడిచిపెట్టే స్థాయికి మనుషులు దిగజారుతున్నారని మరోసారి రుజువైంది. అనకాపల్లి జిల్లా కసింకోట మండలం కొత్తపల్లిలో జరిగిన ఈ ఘటన మానవత్వాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. బీమా పాలసీల సొమ్ము కోసం అల్లుడు తన మామను హత్య చేసి, ఆ నేరాన్ని రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు ప్రయత్నించాడు. మృతుడు నారాయణరావు (54) పేరిట ఉన్న బీమా డబ్బులు తనకు ఇవ్వాలంటూ అల్లుడు అన్నవరం, అతని కుమారుడు ప్రసాద్ కొంతకాలంగా ఒత్తిడి తెస్తూ వచ్చారు. అయితే బీమా సొమ్ము ఇవ్వడానికి నారాయణరావు నిరాకరించడంతో వారి మధ్య విభేదాలు తీవ్రమయ్యాయి. చివరకు మామను హతమార్చితేనే డబ్బు వస్తుందన్న దురాలోచనతో అన్నవరం ఈ నెల 9వ తేదీన ఘోరానికి పాల్పడ్డాడు. కొత్తపల్లి రోడ్డుపై నారాయణరావును రాడ్డుతో తలపై కొట్టి హత్య చేసిన అనంతరం, గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో మృతి చెందినట్లు కసింకోట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మొదట పోలీసులు దీనిని రోడ్డు ప్రమాదంగా నమోదు చేశారు. సహకరించినట్లు వెల్లడించారు. డబ్బు ఆశలో సొంత మామ ప్రాణం తీసిన ఈ ఘటన కొత్తపల్లి గ్రామంలో తీవ్ర సంచలనంగా మారింది.

# ఓటు అమ్ముకోవద్దు

- **మీ చేతిలో ఉన్న వజ్రాయుధం ఓటు**
- **యువతను రాజకీయాల్లో ప్రోత్సహించండి**
- **సరైన ఆలోచన చేసి నిర్ణయం తీసుకోండి**
- **సర్పంచ్ అభ్యర్థి కొంగంటి సందీప్**



**వేద న్యూస్, హన్మకొండ:**

ప్రజలందరూ విజ్ఞతతో ఆలోచించి.. ప్రస్తుత సర్పంచ్ ఎన్నికల్లో సరైన అభ్యర్థికి ఓటు వేయాలని సర్పంచ్ అభ్యర్థి కొంగంటి సందీప్ కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. యువతను రాజకీయాల్లో బలపరిచే విధంగా జనం మద్దతు ఇవ్వాలని దేవునూరు గ్రామ ప్రజలను కోరారు. ఓటును అమ్ముకోవద్దని చెప్పారు. తమ చేతిలో ఉన్న వజ్రాయుధం అయిన ఓటును ఉపయోగించుకుని.. తమ అభివృద్ధి, సంక్షేమం కోసం పని చేసే నాయకుడికే మద్దతు తెలపాలని సందీప్ కోరారు. తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని, ఉంగరం గుర్తుకు ఓటేయాలని, గ్రామంలో అభివృద్ధి, సంక్షేమంతో పాటు ముఖ్యమైన నిర్ణయాలన్నింటినీ ప్రజల సమక్షంలో తాను తీసుకుంటానని సర్పంచ్ అభ్యర్థి సందీప్ హామీనిచ్చారు.

వేద న్యూస్

ఆదివారం డిసెంబర్ 14, 2025

# గురుకులాల్లో ఆహార భద్రత

- పరిపాలనా వైఫల్యమా? వ్యవస్థాగత నిర్లక్ష్యమా?
- పేద పిల్లల కడుపుతో జరుగుతున్న ప్రయోగాలు
- కాగితాల పాలనవాస్తవాల విషాదం
- బాధ్యత, పరిష్కారం, భవిష్యత్ దిశ

**వేద న్యూస్ డెస్క్:**

రాష్ట్రంలోని గురుకుల పాఠశాలలు ఒకప్పుడు సామాజిక న్యాయానికి ప్రతీకలు. పేద, వెనుకబడిన వర్గాల పిల్లలకు చదువు, భోజనం, వసతి అన్నీ ఒకే చోట అందించే వ్యవస్థగా గురుకులాలు గుర్తింపు పొందాయి. కానీ నేడు అదే గురుకులాలు విద్యార్థుల ఆరోగ్యానికి ముప్పుగా మారుతున్నాయి. వరుసగా కలుషిత ఆహార ఘటనలు, ఆసుపత్రుల పాలవుతున్న చిన్నారులు, అన్నంలో పురుగులున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు ఇవన్నీ పాలనపై గంభీర ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.

ఇది ఒక్కో గురుకులం సమస్య కాదు; ఇది ఒక వ్యవస్థ మొత్తం క్షీణతకు సంకేతం. భోజన సరఫరా అనేది కాంట్రాక్టు ప్రక్రియగా మారినప్పటి నుంచే నాణ్యత వెనుకబడి పోతోంది. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందాలనే ధోరణి పిల్లల ఆరోగ్యాన్ని పణంగా పెట్టే స్థాయికి చేరింది. వంటగదుల పరిశుభ్రత, ముడి సరుకుల నాణ్యత, నిల్వ విధానాలు ఇవన్నీ తనిఖీ చేయాల్సిన అధికారులు ఉన్నప్పటికీ, పర్యవేక్షణ కాగితాలకే పరిమితమవుతోంది.

ప్రతి ఘటన తర్వాత కమిటీలు, నివేదికలు, హెచ్చరికలు వస్తున్నాయి. కానీ అదే ఘటనలు మళ్లీ మళ్లీ జరుగుతున్నాయంటే, ఆ చర్యల ప్రభావం ఎంత ఉందో స్పష్టమవుతోంది. ఒక విద్యార్థి అస్వస్థతకు గురైతే అది ఒక కుటుంబం మొత్తం గుండెలను కదిలిస్తుంది. కానీ పాలనకు అది ఒక ఫైల్ నెంబర్‌గా మాత్రమే మిగిలిపోతే, సమస్య అక్కడే ఉంది. బాధ్యత వ్యక్తులపై కాకుండా వ్యవస్థపై నెట్టివేయబడుతోంది.

ఇక్కడ అసలు బాధాకరమైన విషయం విద్యార్థుల మానసిక స్థితి. ఆసుపత్రిలో చికిత్స పొందిన పిల్లలు తిరిగి హాస్టల్‌కు వెళ్లేందుకు భయపడుతున్నారు. ఇది కేవలం ఆహార భద్రతపై కాదు, మొత్తం గురుకుల వ్యవస్థపై నమ్మకం కోల్పోయిన పరిస్థితి. భయంతో, అనారోగ్యంతో, అనిశ్చితిలో ఉన్న పిల్లల నుంచి చదువులో ప్రతిభ ఆశించడం అన్యాయం. విద్య అంటే పుస్తకాలు మాత్రమే కాదు; భద్రత, విశ్వాసం కూడా.

ప్రభుత్వాలు బడ్జెట్ గణాంకాలు చూపిస్తూ గురుకులాలపై ఖర్చు పెరిగిందని చెబుతాయి. కానీ ఆ డబ్బు పిల్లల కడుపు వరకు చేరుతోందా అన్నదే అసలు ప్రశ్న. సన్నబియ్యందొడ్డు బియ్యం వాదనలు, సరఫరాదారుల మార్పులు, విధానాల మార్పులు ఇవన్నీ రాజకీయ చర్చలుగా మారాయి. కానీ పిల్లలకు కావలసింది రాజకీయ వాదనలు కాదు; రోజుకు మూడు పూటలు నాణ్యమైన భోజనం.పరిష్కారం సాధ్యమే కానీ సంకల్పం కావాలి. మొదటగా బాధ్యతను స్పష్టంగా నిర్ణయించాలి. కలుషిత ఆహారం ఘటన జరిగితే సంబంధిత కాంట్రాక్టర్, అధికారిపై తక్షణ చర్యలు తీసుకోవాలి.

రెండవది, భోజన సరఫరా వ్యవస్థను స్థానిక స్థాయిలో పర్యవేక్షించే విధానాన్ని బలోపేతం చేయాలి. తల్లిదండ్రులు, గ్రామస్థులు, స్వచ్ఛంద సంస్థలకు పర్యవేక్షణలో పాత్ర ఇవ్వాలి.అదే సమయంలో, గురుకులాలను రాజకీయ ప్రచార వేదికలుగా కాకుండా, పిల్లల జీవన వ్యవస్థలుగా చూడాల్సిన దృష్టికోణం రావాలి. భవిష్యత్ పౌరులను తయారు చేసే చోట నిర్లక్ష్యం జరిగితే, దాని ప్రభావం మొత్తం సమాజంపై పడుతుంది. ఈ సమస్యను తేలికగా తీసుకుంటే, రేపు ఇది కేవలం పరిపాలనా వైఫల్యంగా కాకుండా, ఒక తరం పట్ల చేసిన సామూహిక నిర్లక్ష్యంగా చరిత్రలో నిలిచిపోతుంది.చివరికి ప్రశ్న ఒక్కటే గురుకులాలు పిల్లల ఆశల నిలయాలా, లేక పాలన వైఫల్యాల అద్దాలా? దీనికి సమాధానం ప్రభుత్వ చర్యల్లోనే ఉంటుంది. మాటలు కాదు, ప్రకటనలు కాదు, కమిటీలు కాదు నిరంతర పర్యవేక్షణ, బాధ్యత, మానవీయ దృష్టికోణమే గురుకులాల భవిష్యత్తును రక్షించగలదు.

# నూతన సంవత్సర వేడుకలపై పోలీస్ మార్గదర్శకాలు

- భద్రత అవసరమా? కఠినత అతిగా మారుతోందా?
- శాంతిభద్రతల పేరుతో నియంత్రణల పెరుగుదల
- పౌర స్వేచ్ఛప్రజా భద్రత మధ్య సమతుల్యత అవసరం
- నిబంధనలు పాటించాలా? లేక భయ వాతావరణం సృష్టించాలా?

**వేద న్యూస్ డెస్క్:**

నూతన సంవత్సరం వేడుకలు అంటే ఉత్సాహం, ఆనందం, కొత్త ఆశల ప్రారంభం. కానీ ప్రతి ఏడాది డిసెంబర్ 31 దగ్గరపడగానే పోలీస్ మార్గదర్శకాలు, ఆంక్షలు, హెచ్చరికల జాబితాలు ముందుకు వస్తున్నాయి. స్టార్ హోటళ్లు, పబ్‌లు, క్లబ్బులు, రెస్టారెంట్లకు అనుమతులు, సీసీటీవీలు, శబ్ద నియంత్రణ, మద్యం పరిమితులు, డ్రంక్ డ్రైవింగ్ హెచ్చరికలు ఇవన్నీ భద్రత కోసమేనని పోలీసులు చెబుతున్నారు. కానీ ఇక్కడ అసలు ప్రశ్న ఒకటే: ఇవన్నీ నిజంగా ప్రజల భద్రత కోసమేనా? లేక కఠినత అతిగా మారుతోందా?ప్రజా భద్రత ప్రభుత్వాల ప్రాథమిక బాధ్యత.

గతంలో జరిగిన ప్రమాదాలు, డ్రంక్ డ్రైవింగ్ కేసులు, మహిళలపై నేరాలు, అల్లర్లు చూసినప్పుడు పోలీసుల అప్రమత్తత అర్థవంతమే. ఒక చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదంగా మారే అవకాశం ఉన్నప్పుడు ముందస్తు జాగ్రత్తలు అవసరమే. ఈ కోణంలో చూస్తే శబ్ద నియంత్రణ, సీసీటీవీ పర్యవేక్షణ, మత్తు పదార్థాలపై కఠిన చర్యలు సమంజసంగానే కనిపిస్తాయి.కానీ సమస్య అక్కడ మొదలవుతోంది. నిబంధనలు భద్రత కోసం కాకుండా, భయాన్ని సృష్టించే స్థాయికి చేరితే పరిస్థితి మారుతుంది. ప్రతీ వేడుకను అనుమానంతో చూడటం, ప్రతి పౌరుడిని నేరస్థుడిలా భావించడం ప్రజాస్వామ్యానికి ఆరోగ్యకరమా అనే ప్రశ్న తలెత్తుతుంది. “రాత్రి 10 తర్వాత శబ్దం లేదు”, “1 గంట తర్వాత అన్నీ మూసివేయాలి”, “ప్రతి అడుగుకి కేసు” అన్న భావన ప్రజల్లో ఉత్సవ భావనను చంపేస్తోంది.ఇంకా ఒక ముఖ్యమైన అంశం ఆర్థిక ప్రభావం.

హోటళ్లు, పబ్‌లు, ఈవెంట్ మేనేజర్లు ఈ నిబంధనల వల్ల భారీ నష్టాలను ఎదుర్కొంటున్నారు. ముందస్తు అనుమతులు, భద్రతా సిబ్బంది, సాంకేతిక ఏర్పాట్లు ఇవన్నీ చిన్న, మధ్యస్థ వ్యాపారాలకు భారంగా మారుతున్నాయి. పెద్ద సంస్థలు తట్టుకోగలిగినా, చిన్న వ్యాపారాలు మాత్రం వెనక్కి తగ్గాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఇది ఉపాధి అవకాశాలపై కూడా ప్రభావం చూపుతోంది.డ్రంక్ డ్రైవింగ్‌పై కఠిన చర్యలు అవసరమే. కానీ అందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా సమాంతరంగా ఉండాలి. “మద్యం తాగితే కేసు” అనే హెచ్చరిక సరిపోదు; సురక్షిత రవాణా సదుపాయాలు, క్యాబ్ సేవలు, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ రాత్రివేళల్లో అందుబాటులో ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. లేకపోతే ఇది శిక్ష విధించే పాలనగా మాత్రమే మిగిలిపోతుంది.మహిళల భద్రత అంశంలో షీ టీమ్స్, పర్యవేక్షణ అవసరం. కానీ అదే సమయంలో మహిళలు కూడా స్వేచ్ఛగా వేడుకల్లో పాల్గొనే వాతావరణం ఉండాలి. భద్రత పేరుతో అనవసర జోక్యాలు, వేధింపులు జరిగితే, అది రక్షణ కాదు నియంత్రణగా మారుతుంది.

# ఢిల్లీలో తీవ్ర వాయు కాలుష్యం..

- అమల్లోకి స్టేజ్-3 ఆంక్షలు
- డేంజర్ బెల్స్ మోగుతున్న గాలి
- నాణ్యతజీఆర్‌ఏపీ స్టేజ్-3 అమలు.. కఠిన ఆంక్షలు
- పొగమంచుతో దృశ్యమానత తగ్గింపు



**న్యూఢిల్లీ, వేద న్యూస్ :**

దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరింది. గాలి నాణ్యత రోజురోజుకూ మరింత క్షీణిస్తోంది. శనివారం ఉదయం ఢిల్లీఎన్సీఆర్ ప్రాంతంలో 18 మానిటరింగ్ స్టేషన్లలో ఏక్యూఐ స్థాయిలు 400కు పైగానే నమోదయ్యాయి. మొత్తం ఢిల్లీ నగర ఓవరాల్ ఏక్యూఐ 387గా ఉండటంతో అధికారులు అప్రమత్తమయ్యారు. పరిస్థితి మరింత దిగజారకుండా ఉండేందుకు కఠిన చర్యలు చేపట్టారు. తీవ్ర కాలుష్యం నేపథ్యంలో ఢిల్లీఎన్సీఆర్‌లో జీఆర్‌ఏపీ స్టేజ్-3 ఆంక్షలను అమలు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. అనవసర నిర్మాణాలు, కూల్చివేత పనులు, రాత్రివేళ క్రషింగ్, మైనింగ్ కార్యకలాపాలపై నిషేధం విధించారు. డీజిల్‌తో నడిచే పాత వాహనాలకు ఢిల్లీలోకి ప్రవేశం నిరోధించారు. కార్యాలయాలు 50 శాతం సిబ్బందితో మాత్రమే పనిచేయాలని సూచించగా, విద్యాసంస్థలు హైబ్రిడ్ విధానాన్ని అనుసరించాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. ఐదో తరగతి వరకు విద్యార్థులకు ఆన్‌లైన్ తరగతులు నిర్వహించాలని సూచించింది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు గణాంకాల ప్రకారం వజీర్‌పూర్‌లో అత్యధికంగా 443 ఏక్యూఐ నమోదైంది. జహంగీర్‌పురి, వివేక్ విహార్, రోహిణి, ఆనంద్ విహార్, అశోక్ విహార్ వంటి అనేక ప్రాంతాల్లోనూ కాలుష్య స్థాయిలు ప్రమాదకరంగా ఉన్నాయి. ఎన్సీఆర్ పరిధిలోని ఘజియాబాద్, నోయిడాల్లో కూడా ఏక్యూఐ 422గా నమోదైంది. కాలుష్య ప్రభావంతో పిల్లలు, వృద్ధులు, శ్వాసకోశ సమస్యలతో బాధపడేవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.కాలుష్యానికి తోడు దట్టమైన పొగమంచు నగరాన్ని కమ్మేయడంతో దృశ్యమానత గణనీయంగా తగ్గింది. ఈ నేపథ్యంలో ఢిల్లీ విమానాశ్రయం ప్రయాణికులకు అడ్వైజరీ జారీ చేసింది. ఉత్తరప్రదేశ్, పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లోనూ పొగమంచు పరిస్థితులు నెలకొన్నాయి. వాయు నాణ్యత ప్రమాణాల ప్రకారం 401 నుంచి 500 మధ్య ఏక్యూఐ ఉంటే ప్రమాదకర స్థాయిగా పరిగణిస్తారు. ప్రస్తుతం ఢిల్లీ ఆ స్థాయికి చేరువలో ఉండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

# యుద్ధాలు గెలువడానికి మాటలు పనికిరావు



- సీడీఎస్ అనిల్ చౌహాన్‌మాటలతో కాదుడ స్పష్టమైన చర్యలతోనే విజయం
- పాకిస్థాన్‌కు సీడీఎస్ చురకలు
- ఆపరేషన్ సింధూర్ కొనసాగుతూనే ఉంటుంది

**హైదరాబాద్, వేద న్యూస్:**

మాటలతో యుద్ధాలు గెలవలేమని, స్పష్టమైన చర్యలు, క్రమశిక్షణ, వేగవంతమైన నిర్ణయాల ద్వారానే విజయాలు సాధ్యమవుతాయని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ స్పష్టం చేశారు. శనివారం హైదరాబాద్‌లోని దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో నిర్వహించిన కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్‌లో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా పాకిస్థాన్ వైఖరిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో పాకిస్థాన్‌కు భారీ నష్టం వాటిల్లినప్పటికీ, తామే విజయం సాధించామని ఆ దేశం ప్రచారం చేసుకుంటోందని సీడీఎస్ పేర్కొన్నారు. బలహీన వ్యవస్థలు, అస్థిర పాలన కారణంగా ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో అభద్రత, ఘర్షణాత్మక పరిస్థితులు ఏర్పడుతున్నాయని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు దాయాది దేశానికి స్పష్టమైన హెచ్చరికగా భావించబడుతున్నాయి. భారత దేశానికి బలమైన ప్రజాస్వామ్య వ్యవస్థ, పటిష్టమైన సాయుధ దళాలు ఉన్నాయని అనిల్ చౌహాన్ తెలిపారు. సైనికుల నైపుణ్యం, క్రమశిక్షణ, ఆధునికీకరణే భారత్‌కు అసలైన బలమని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులను భారత సైన్యం వేగంగా అందిపుచ్చుకుంటోందని, యువ అధికారులే భవిష్యత్తు నేతలని పేర్కొంటూ వారికి పలు సూచనలు చేశారు. దేశ సేవకు తమ పిల్లలను అంకితం చేసిన తల్లిదండ్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో క్యాడెట్లకు అత్యుత్తమ శిక్షణ అందుతోందని సీడీఎస్ ప్రశంసించారు. విధుల్లో నిర్లక్ష్యానికి చోటు లేదని, చేసే తప్పులకు బాధ్యత తప్పదని హెచ్చరించారు. ఆపరేషన్ సింధూర్ కొనసాగుతూనే ఉంటుందని, సాయుధ దళాలు ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

# వచ్చే ఏడాది నుంచి పెరగనున్న కార్ల ధరలు

**వేద న్యూస్ డెస్క్:**

భారత లగ్జరీ కార్ల మార్కెట్ వినియోగదారులకు కొత్త ఏడాది ప్రారంభం నుంచే అదనపు భారం పడనుంది. జర్మనీకి చెందిన ప్రపంచ ప్రఖ్యాత ఆటోమొబైల్ సంస్థ మెర్సిడెస్‌బెంజ్ దేశంలో అమ్మకాలు చేస్తున్న తమ కార్ల ధరలను వచ్చే జనవరి 1 నుంచి 12 శాతం వరకు పెంచనున్నట్లు ప్రకటించింది. ఇప్పటికే పెరిగిపోయిన కార్యకలాప ఖర్చులు, దిగుమతి భాగాలపై వచ్చిన అదనపు భారం ఈ నిర్ణయానికి కారణమని కంపెనీ స్పష్టం చేసింది.ఇటీవల కాలంలో యూరో మారకం విలువ స్థిరంగా రూ.100 మార్కు పైనే ఉండడం, యంత్ర భాగాల దిగుమతి వ్యయాలను భారీగా పెంచింది. భారత మార్కెట్ కోసం స్థానిక తయారీ భాగాలను ఎక్కువగా వినియోగించేందుకు కంపెనీ కృషి చేసినప్పటికీ, మొత్తం ఖర్చును తగ్గించడానికి అది సరిపోలేదని మెర్సిడెస్‌బెంజ్ ఇండియా ఎండీ, సీఈఓ సంతోష్ అయ్యర్ వివరించారు. ఉత్పత్తి ఖర్చులు, కమోడిటీ ధరలు, రవాణా వ్యయాలు, లాజిస్టిక్ కార్యకలాపాల పెరుగుదలతో కంపెనీపై ఒత్తిడి పెరిగి, ధరలను సర్దుబాటు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన తెలిపారు.ప్రస్తుతం కంపెనీ అత్యధికంగా దిగుమతి చేసుకునే భాగాల్లో ఇంజిన్ కంపొనెంట్లు, ఎలక్ట్రికల్ యూనిట్లు, ప్రీమియం అంతర్గత డిజైన్ మెటీరియల్స్ వంటి పరికరాలు ఉన్నాయి. వీటి ధరలు అంతర్జాతీయ మార్కెట్లో పెరుగుతుండడంతో మొత్తం వాహన నిర్మాణ వ్యయం పెరిగిపోయింది. కొత్త సంవత్సరం ప్రారంభం నుంచే ఈ అదనపు వ్యయం వినియోగదారులపై పడ నుంది.ఈ నేపథ్యంలో లగ్జరీ కార్ల కొనుగోలు చేయాలనుకునే వినియోగదారులు ఈ ఏడాది డిసెంబర్ నెలలోనే కొనుగోలు పూర్తి చేస్తే కొంత మేర లాభం పొందే అవకాశం ఉంది.




ఆటో మార్కెట్ నిపుణుల అంచనా ప్రకారం, రాబోయే నెలల్లో మరికొన్ని లగ్జరీ బ్రాండ్‌లు కూడా ఇదే దారిని అనుసరించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. కొత్త నియంత్రణలు, ఉత్పత్తి ప్రమాణాల పెరుగుదలతో భారత కార్ల మార్కెట్‌లో ధరలు క్రమంగా పెరిగే ధోరణి కనిపిస్తోందని పరిశ్రమ వర్గాలు తెలియజేస్తున్నాయి. మెర్సి డెస్‌బెంజ్ ధరల పెంపు నిర్ణయం అమల్లోకి వచ్చిన తర్వాత కొన్ని మోడళ్ల ధరలు లక్షల్లో పెరగవచ్చని డీలర్ వర్గాలు అ ఇక వినియోగదారులు కొత్త కార్ల కోసం వెచ్చించాల్సిన మొత్తం ఖర్చుపై ఈ పెంపు ప్రత్యక్ష ప్రభావం చూపనుంది. కొత్త సంవత్సరం మొదలయ్యే సరికి లగ్జరీ కార్ల మార్కెట్లో ఈ ధరల పెరుగుదల స్పష్టంగా కనిపించనుంది.

# పోస్టాఫీస్‌లో మ్యూచువల్ ఫండ్ సేవలు ప్రారంభం

**వేద న్యూస్ డెస్క్:**

దేశవ్యాప్తంగా పెట్టుబడిదారులకు మరింత చేరువగా మ్యూచువల్ ఫండ్ సేవలను అందించేందుకు బీఎస్ఈ, ఇండియా పోస్ట్ కలిసి కీలకమైన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ భాగస్వామ్యంతో దేశంలోని 1.64 లక్షలకు పైగా పోస్టాఫీసుల్లో మ్యూచువల్ ఫండ్ పెట్టుబడి సేవలు అందుబాటులోకి రానున్నాయి.ఇప్పటివరకూ ప్రధానంగా పట్టణాలు, మెట్రో నగరాల్లో మాత్రమే ఎక్కువగా వినియోగంలో ఉన్న మ్యూచువల్ ఫండ్స్ ఇప్పుడు గ్రామీణ, సెమీఅర్బన్ ప్రాంతాల ప్రజలకు కూడా సులభంగా చేరే అవకాశం ఏర్పడింది. పోస్టాఫీసుల ద్వారా బీఎస్ఈ స్టార్‌ఎంఎఫ్ ప్లాట్‌ఫామ్ సేవలను ఉపయోగించుకునే వీలు ఉండనుంది.ఈ కొత్త ప్రాజెక్ట్‌లో భాగంగా ఎంపిక చేసిన పోస్టల్ ఉద్యోగులు, ఏజెంట్లకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. పెట్టుబడిదారులకు మార్గదర్శకత్వం, అవసరమైన సమాచారాన్ని సులభంగా అందించేలా చర్యలు చేపట్టారు.ఈ చర్యతో దేశంలో ఆర్థిక అక్షరాస్యత పెరుగుతుందని, చిన్న పెట్టుబడిదారులు కూడా మ్యూచువల్ ఫండ్‌ల్లో సురక్షితంగా, బాధ్యతతో పెట్టుబడి పెట్టేందుకు అవకాశం లభిస్తుందని అధికారులు చెబుతున్నారు.



వేద న్యూస్

ఆదివారం డిసెంబర్ 14, 2025

# ఐసీసీ టికెట్ పోస్టర్‌పై పీసీబీ అసంతృప్తి

## – పాక్ కెప్టెన్ ఫొటో కోసం డిమాండ్

**వేద న్యూస్ డెస్క్:**

వచ్చే ఏడాది భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్న టీ20 ప్రపంచకప్ టికెట్ల అమ్మకాలు ప్రారంభమయ్యాయి. డిసెంబర్ 11 సాయంత్రం 6:45 నుంచి 'బుక్‌మైషో'లో టికెట్లు అందుబాటులోకి వచ్చాయి. అయితే.. ఐసీసీ విడుదల చేసిన టికెట్ పోస్టర్‌పై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) అసంతృప్తి వ్యక్తం చేస్తోంది. మెగా టోర్నీ టికెట్ల పోస్టర్ మీద తమ జట్టు కెప్టెన్ సల్మాన్ అఘా ఫొటో లేకపోవడంపై పీసీబీ మండిపడుతోంది. పురుషుల పొట్టి ప్రపంచకప్ టికెట్లను డిసెంబర్ 11న విడుదల చేసింది ఐసీసీ. టికెట్ పోస్టర్‌పై ప్రధాన జట్ల కెప్టెన్ల ఫొటోలను మాత్రమే ముద్రించారు. భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, మిచెల్ మార్ష్ (ఆస్ట్రేలియా), హ్యారీ బ్రూక్(ఇంగ్లండ్), దసున్ శనక(శ్రీలంక), ఎడెన్ మర్క్‌రమ్(దక్షిణాఫ్రికా) ఫొటోలు మాత్రమే ఉన్నాయి. దాంతో.. తమది కూడా పెద్ద జట్టేనని, తమ కెప్టెన్ సల్మాన్ అఘా ఫొటో లేకపోవడం అవమానకరమని పాక్ క్రికెట్ బోర్డు అంటోంది. ఇటీవల ఆసియా కప్ ప్రచారంలోనూ తమ కెప్టెన్ ఫొటోను ఉపయోగించలేదని, ఇప్పుడు టీ20 ప్రపంచకప్‌లోనూ తమ జట్టును ఐసీసీ విస్మరించిందని పీసీబీ వాపోతోంది.'ఈమధ్యే ముగిసిన ఆసియా కప్‌లోనూ మాకు ఇలాంటి పరిస్థితే ఎదురైంది. అప్పుడు అధికారిక ప్రసార సాధనాల్లో పాక్ కెప్టెన్ ఫొటో లేదు. ఆసియా క్రికెట్ కౌన్సిల్‌ను ఇదేంటి? అని ప్రశ్నించగా.. టోర్నీ ప్రచార వీడియోలో మా సారథి సల్మాన్ అఘా ఫొటోను పెట్టారు. ఇప్పుడు టీ20




ప్రపంచకప్ టికెట్ పోస్టర్ మీద కూడా మా జట్టు కెప్టెన్ ఫొటో లేదు. ఈ విషయాన్ని ఐసీసీతోనే తేల్చుకుంటాం. మా కెప్టెన్ ఫొటో పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం' అని పీసీబీ వర్గాలు తెలిపాయి. వచ్చే ఏడాది ఫిబ్రవరి 7న భారత్, శ్రీలంక వేదికగా ప్రపంచకప్ షురూ కానుంది. పాక్ జట్టు మ్యాచ్‌లన్నీ కొలంబోలో జరుగనున్న విషయం తెలిసిందే.

# సూర్యకుమార్, శుభ్‌మన్ గిల్ ఫామ్‌పై ఆకాశ్ చోప్రా అసంతృప్తి



**వేద న్యూస్ డెస్క్:**

టీమిండియా ఇరవైఐదు జట్టుకు నాయకత్వం వహిస్తున్న సూర్యకుమార్ యాదవ్ వరుస వైఫల్యాలతో ఇబ్బంది పడుతుండటం జట్టు వర్గాలు, అభిమానులు మాత్రమే కాదు, మాజీ ఆటగాళ్లలో కూడా ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో మాజీ ఓపెనర్ ఆకాశ్ చోప్రా స్పష్టమైన విమర్శలు చేశారు. కెప్టెన్సీ అంటే కేవలం టాస్ వేయడం, బౌలర్లను మార్చడం మాత్రమే కాదని, జట్టుకు అత్యున్నత స్థానంలో బ్యాటింగ్ చేసి పరుగులు చేయడం ప్రధాన కర్తవ్యమని ఆయన పేర్కొన్నారు. గత పదిహేడు ఇన్నింగ్స్‌లలో సూర్యకుమార్ సగటు అత్యల్పంగా ఉండటం, ఒక్క అర్ధశతకం కూడా చేయకపోవడం తీవ్ర ఆందోళన కలిగించే అంశమని చోప్రా అభిప్రాయపడ్డాడు.ఉపనాయకుడు శుభ్‌మన్ గిల్ కూడా ఇదే పరిస్థితిని ఎదుర్కొంటున్నాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో ఇరవైఐదు పోటీలో ఇద్దరి వైఫల్యం స్పష్టంగా జట్టు ఓటమికి కారణమైంది. ప్రపంచ కప్‌కు ముందు ఎనిమిది మ్యాచ్‌లే మిగిలి ఉండటంతో, ఈ ఇద్దరి పునరాగమనం అత్యవసరమని జట్టు యాజమాన్యం భావిస్తోంది. సూర్యకుమార్ గత పోటీల్లో ఎక్కువ ఇన్నింగ్స్‌లు ఆడినా, చేసిన పరుగులు అతి తక్కువగా ఉండటం విశ్లేషకుల్లో సందేహాలు రేకెత్తిస్తోంది. గిల్ బ్యాటింగ్‌లో కూడా ధైర్యం, స్వేచ్ఛ తగ్గిందనే భావన వ్యక్తమవుతోంది.అయితే సూర్యకుమార్, గిల్ ఇద్దరూ గతంలో అనేకసార్లు తమ సామర్థ్యాన్ని నిరూపించుకున్నందున, తిరిగి రాణించే శక్తి ఉన్నదని కోచ్‌లు, సహచరులు నమ్ముతున్నారు. రాబోయే కీలక పోటీల్లో వీరి ప్రదర్శన ఎలా ఉండబోతోందన్న ఆసక్తి పెరుగుతోంది.గత పదిహేడు ఇన్నింగ్స్‌లలో సూర్యకుమార్ సగటు అత్యల్పంగా ఉండటం, ఒక్క అర్ధశతకం కూడా చేయకపోవడం తీవ్ర ఆందోళన కలిగించే అంశమని చోప్రా అభిప్రాయపడ్డాడు.ఉపనాయకుడు శుభ్‌మన్ గిల్ కూడా ఇదే పరిస్థితిని ఎదుర్కొంటున్నాడు. దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో ఇరవైఐదు పోటీలో ఇద్దరి వైఫల్యం స్పష్టంగా జట్టు ఓటమికి కారణమైంది. ప్రపంచ కప్‌కు ముందు ఎనిమిది మ్యాచ్‌లే మిగిలి ఉండటంతో, ఈ ఇద్దరి పునరాగమనం అత్యవసరమని జట్టు యాజమాన్యం భావిస్తోంది. గత పదిహేడు ఇన్నింగ్స్‌లలో సూర్యకుమార్ సగటు అత్యల్పంగా ఉండటం, ఒక్క అర్ధశతకం కూడా చేయకపోవడం తీవ్ర ఆందోళన కలిగించే అంశమని చోప్రా అభిప్రాయ సూర్యకుమార్ గత పోటీల్లో ఎక్కువ ఇన్నింగ్స్‌లు ఆడినా, చేసిన పరుగులు అతి తక్కువగా ఉండటం విశ్లేషకుల్లో సందేహాలు రేకెత్తిస్తోంది. గిల్ బ్యాటింగ్‌లో కూడా ధైర్యం, స్వేచ్ఛ తగ్గిందనే భావన వ్యక్తమవుతోంది.

# హైదరాబాద్‌లో మెస్సి సందడి ప్రారంభం



**వేద న్యూస్ డెస్క్:**

అర్జెంటీనా ఫుట్‌బాల్ చక్రవర్తి లియోనల్ మెస్సి హైదరాబాద్ నేలపై అడుగుపెట్టిన నుంచే నగరం పండగ వాతావరణంలో మునిగిపోయింది. 'గోట్ ఇండియా టూర్'లో భాగంగా కోల్‌కతా సందర్శన అనంతరం శనివారం మధ్యాహ్నం మెస్సి శంషాబాద్ విమానాశ్రయంలో దిగాడు. విమానాశ్రయం నుంచి బయటకు రాగానే అతడి కోసం ఎదురుచూస్తున్న అభిమానుల హర్షధ్వనులు మారుమ్రోగాయి.మెస్సి రాక సందర్భంగా పోలీసులు అత్యంత కట్టుదిట్టమైన భద్రతను అమలు చేశారు. విమానాశ్రయం నుంచి ఫలక్‌నుమా ప్యాలెస్‌కు ప్రత్యేక కాన్వాయ్‌లో ఫుట్‌బాల్ మాంత్రికుడు బయలుదేరాడు. అక్కడ ఏర్పాటు చేసిన 100 మందితో 'మీట్ అండ్ గ్రీట్' ఫొటో సెషన్‌లో పాల్గొననున్నాడు. కేవలం కేటాయించిన క్యూఆర్ పాస్ ఉన్నవారికి మాత్రమే ప్రవేశం కల్పించనున్నారు.సాయంత్రం 6:30 గంటల సమయంలో మెస్సి బృందం 20 వాహనాల కాన్వాయ్లో ఉప్పల్ స్టేడియం చేరుకోనుంది. అక్కడ ప్రధాన ఈవెంట్ జరగనుంది. స్టేడియంలో ముందుగా 30 మంది పిల్లలకు ఫుట్‌బాల్ శిక్షణ ఇవ్వబోతున్నాడు. అనంతరం మెస్సి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జట్టుతో ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడనున్నాడు. ఈ మ్యాచ్ తర్వాత విజేత, రన్నరప్ జట్లకు స్వయంగా బహుమతులు అందజేస్తాడు.కోల్‌కతాలో జరిగిన కార్యక్రమంలో ఏర్పడిన రద్దీ, ఉద్రిక్తతలను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ పోలీసులు అప్రమత్తంగా ఉన్నారు. డీజీపీ శివధర్ రెడ్డి స్వయంగా ఉప్పల్ స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలించారు. పోలీసు బలగాల భారీ మోహరింపు కొనసాగుతోంది.హైదరాబాద్ మొత్తం ఒక్క మెస్సినే చూస్తోందిడ నగరం నేడు నక్షత్రం కోసం శ్వాస ఆపి ఎదురుచూస్తోంది.

# గన్‌మెన్స్ మధ్య స్టైలిష్‌గా వెంకటేశ్


**వేద న్యూస్ డెస్క్:**




టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి టైటిల్ పాత్రలో నటిస్తున్న 'మన శంకర వర ప్రసాద్ గారు' చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో లేడీ సూపర్ స్టార్ నయనతార కీలక పాత్రలో నటిస్తుండగా, వెంకటేశ్ ప్రత్యేక పాత్రలో కనిపించనున్నారు .వెంకీ మామ పాత్ర ఎలా ఉండబోతుందన్న ఆసక్తికి మేకర్స్ తాజాగా సమాధానమిచ్చారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన పోస్టర్‌లో హెలికాప్టర్ నుంచి స్టైలిష్‌గా ల్యాండ్ అవుతున్న వెంకీ, చుట్టూ గన్‌మెన్స్ పహారాఈ లుక్ మొత్తం సినిమాకే సెపరేట్ హైప్ తెచ్చింది. ఈ పోస్టర్‌తో వెంకటేశ్ పాత్ర పవర్‌ఫుల్, స్టైలిష్, ఫన్‌తో నిండినదిగా ఉండబోతుందని స్పష్టమవుతోంది. చిరంజీవి వెంకీ కాంబినేషన్‌పై ప్రేక్షకుల్లో ఉన్న ఆసక్తి మరింత పెరుగుతోంది. ఇద్దరి కలిసి వచ్చే సాంగ్ సినిమా హైలైట్‌గా నిలుస్తుందని టాక్. ఈ చిత్రంలో వీటీవీ గణేశ్, కేథరిన్ థ్రెసా, హర్షవర్ధన్, రేవంత్ భీమల వంటి నటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్త నిర్మాణంలో వస్తున్న ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నాడు.సంక్రాంతి 2026 కానుకగా విడుదల చేయడానికి సిద్ధమవుతున్న ఈ చిత్ర విడుదల తేదీపై మేకర్స్ త్వరలో స్పష్టత ఇవ్వనున్నారు

# అఖండ 2 తొలిరోజు కలెక్షన్లు

## – బాక్సాఫీస్‌ను కుదిపేసిన బాలయ్య సునామీ



**వేద న్యూస్ డెస్క్:**

నటసింహం నందమూరి బాలకృష్ణ బోయపాటి శ్రీను కాంబినేషన్ అంటే తెలుగు ప్రేక్షకులకు మాస్ మేజిక్ గ్యారంటీ. 2021లో సంచలనం సృష్టించిన 'అఖండ' తర్వాత వచ్చిన సీక్వెల్ 'అఖండ 2' ఈసారి ఆ అంచనాలను మాత్రమే కాదు, మరీ ఎక్కువగా నిలబెట్టింది. డిసెంబర్ 12న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ ఫ్యాంటసీ యాక్షన్ థ్రిల్లర్ మొదటి రోజే బాక్సాఫీస్ వద్ద చరిత్ర సృష్టించింది.నిర్మాణ సంస్థ ప్రకటించిన వివరాల ప్రకారం, ప్రీమియర్స్‌తో కలిపి మొదటి రోజే రూ. 59.5 కోట్లు వసూలు చేసి బాలకృష్ణ కెరీర్‌లోనే సరికొత్త రికార్డును నెలకొల్పింది. ఈ స్థాయి ఓపెనింగ్స్ బాలయ్యకు ఇదే తొలిసారి కావడం విశేషం. భారీ అంచనాలు, ప్రేక్షకుల ఎమోషన్, మాస్ ఫుల్ కలిసొచ్చి అఖండ 2ను బాక్సాఫీస్ వద్ద పూర్వం లేని స్థాయిలో దూసుకెళ్లించేలా చేశాయి.అఖండ 2 కథలో దర్శకుడు బోయపాటి దేశభక్తి, ధర్మపరిరక్షణ అంశాలకు యాక్షన్, ఫ్యాంటసీని జోడించి వినూత్నంగా చూపించారు. శత్రుదేశం అయిన చైనా భారత ప్రజల దేవుడిపై విశ్వాసాన్ని కదిలించాలని ప్రయత్నించడం, ఇందుకోసం మహాకుంభమేళా సందర్భంగా వైరస్‌ను గంగలో కలపడం వంటి దుష్టచర్యలు కథలో ప్రధానాంశాలుగా నిలిచాయి.ఈ విపత్తుకు విరుగుడైన వ్యాక్సిన్‌ను కనుగొన్న శాస్త్రవేత్త జనని ప్రమాదంలో పడిపోయినప్పుడు, హిమాలయాల్లో తపస్థాపనలో ఉన్న అఖండ ఆమె ఆర్తనాదాన్ని విని రంగంలోకి దిగుతాడు. దుష్టశక్తులపై అఖండ చేసిన సమరయాత్ర, ప్రజల ధర్మనమ్మకాన్ని ఎలా నిలబెట్టాడనే అంశాలు ప్రేక్షకులను భావోద్వేగాలకు గురి చేస్తున్నాయి.అఖండ 2లో బాలకృష్ణ స్ఫూర్తిదాయకంగా, ఆధ్యాత్మిక శక్తితో నిండిన పాత్రలో మెరిసి మరోసారి అపారమైన స్పందనను తెచ్చుకున్నారు. బోయపాటి శైలి డైలాగులు, పవర్‌ఫుల్ యాక్షన్ బ్లాక్స్, పటిష్టమైన నేపథ్యం సినిమాకు అదనపు బలం చేకూర్చాయి. మొదటి రోజు నుంచే ఇలా సునామీ సృష్టించిన అఖండ 2, వీకెండ్‌లో ఇంకా ఎలాంటి అద్భుతాలు చూపించబోతుందో సినీ వర్గాలు ఉత్కంఠగా గమనిస్తున్నాయి.


# ఓటీటీలోకి రాబోతున్న 'రాజు వెడ్స్ రాంబాయి'

**వేద న్యూస్ డెస్క్ :**

తెలంగాణ ఖమ్మం జిల్లా ఇల్లెందులో జరిగిన నిజ జీవిత ఘటన ఆధారంగా రూపుదిద్దుకున్న గ్రామీణ ప్రేమకథ 'రాజు వెడ్స్ రాంబాయి' థియేటర్లలో ఘన విజయాన్ని సాధించిన విషయం తెలిసిందే. కొత్త దర్శకుడు సాయిలు కంపాటి రూపొందించిన ఈ చిత్రంలో అఖిల్ రాజ్, తేజస్విని రావు తమ సహజ నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. విలన్‌గా నటించిన చైతన్య జొన్నలగడ్డ ప్రదర్శన కూడా సినిమాకు ప్రధాన బలంగా నిలిచింది.చాలా తక్కువ ఖర్చుతో రూపొందిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రూ.17 కోట్లకు పైగా వసూళ్లు సాధించి నిర్మాతలకు భారీ లాభాలు అందించింది. థియేటర్లలో హిట్ అయిన ఈ చిత్రాన్ని ఇప్పుడు ఓటీటీలో చూడాలని ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.ఈటీవీ విన్ ఈ చిత్రానికి డిజిటల్ హక్కులను పొందగా, డిసెంబర్ 19 నుండి స్ట్రీమింగ్ ప్రారంభం కానున్నట్టు సోషల్ మీడియాలో సమాచారం వైరల్ అవుతోంది. అధికారిక ప్రకటన కూడా త్వరలో వెలువడనుంది.డా. నాగేశ్వర్ పూజారి సమర్పణలో, ఈటీవీ విన్ ఒరిజినల్స్ డోలాముఖి సబాల్టర్న్ ఫిల్మ్స్ మాన్సూన్ టేల్స్ బ్యానర్లపై వేణు ఊడుగుల, రాహుల్ మోపిదేవి నిర్మించిన ఈ చిత్రంలో శివాజీ రాజా, అనిత చౌదరి కీలక పాత్రల్లో నటించారు. సురేష్ బొబ్బిలి అందించిన సంగీతం సినిమాకు మరింత భావోద్వేగాన్ని జతచేసింది.గ్రామీణ ప్రేమకథల్ని ఇష్టపడే ప్రేక్షకులకు 'రాజు వెడ్స్ రాంబాయి' ఓటీటీలో తప్పక చూడాల్సిన చిత్రం కానుంది.

# అడ్వాన్స్ బుకింగ్స్‌లో ప్రభాస్ మేనియా

**వేద న్యూస్ డెస్క్:**



రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న 'ది రాజా సాబ్'పై దేశీయంగా మాత్రమే కాదు, విదేశాల్లో కూడా అంచనాలు గగనాన్ని తాకుతున్నాయి. ముఖ్యంగా అమెరికా మార్కెట్‌లో ఈ చిత్రానికి లభిస్తున్న స్పందన రెచ్చగొట్టే స్థాయిలో ఉంది.సంక్రాంతి కానుకగా వచ్చే సంవత్సరం జనవరి 9న విడుదలకు సిద్ధంగా ఉన్న ఈ సినిమా ప్రీమియర్ షోలకు సంబంధించి అమెరికాలో నెల రోజుల ముందుగానే అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభమయ్యాయి. బుకింగ్స్ మొదలైన వెంటనే ఈ చిత్రం ప్రీ–సేల్స్ ద్వారా లక్ష డాలర్ల మార్క్‌ను దాటేసింది. విడుదలకు ఇంకా మంచి సమయం ఉండగానే ఈ స్థాయి రిజర్వేషన్లు రావడం ప్రభాస్ ఓవర్సీస్ క్రేజ్ ఎంత భారీదో మరోసారి నిరూపిస్తోంది.రోమాంటిక్ హారర్ కామెడీ జానర్‌లో రూపొందుతున్న ఈ చిత్రంలో మూడు నాయికలు మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ నటిస్తున్నారు. ఇటీవల వచ్చిన 'రెబల్ సాబ్' పాట అభిమానుల్లో మంచి ఉత్సాహాన్ని రేపింది. త్వరలోనే రెండో పాటను విడుదల చేసి మరింత హైప్‌ను పెంచనున్నట్లు తెలుస్తోంది.పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మిస్తున్న ఈ చిత్రంపై రోజురోజుకు అంచనాలు పెరిగిపోతుండటంతో, సంక్రాంతి బాక్సాఫీస్‌కి ఇది ప్రధాన ఆకర్షణగా మారడం ఖాయం.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073